**Andhra Jyoti, Bangalore, Aug 14 2012**

# టీసీఎస్ ఐటీ క్విజ్ విజేత సెయింట్ పాల్స్



పోలీస్ కమిషనర్‌చేతుల మీదుగా ట్రోఫీ అందుకుంటున్న విజేత జట్టు

మల్లేశ్వరం, ఆగస్టు 13 (ఆన్‌లైన్) : అంతర్ పాఠశాలల విద్యార్థులకు టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ నిర్వహించిన ఐటి క్విజ్ 2012లో నగరానికి చెందిన సెయింట్ పాల్స్ ఆంగ్ల పాఠశాల విజేతగా నిలిచి ట్రో ఫీని అందుకుంది. జాతీయ స్థాయిలో జరిగే ఫైనల్స్‌లో బెంగుళూరు నుంచి ప్రాతినిథ్యం వహించే అదృషాన్ని సంపాదించింది. చౌడయ్య స్మారక భవనంలో సోమవారం జరిగిన ఈ పోటీలో 90 పాఠశాలలనుంచి 1200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఆద్యంతం కుతూహ లం రేకెత్తించిన ఈ క్విజ్ పోటీలో ట్రోఫీని సెయింట్ పాల్స్ పాఠశాలకు చెందిన శిశిర్ ఉమేశ్, ఆశిత్, ఎస్.భరద్వాజ్‌ల టీమ్ గెలుచుకుంది. తీవ్ర పోటీనిచ్చిన ది కుమరన్స్ చిల్డ్రన్స్ పాఠశాల విద్యార్థులు కె. అతీత్, శుభం నందిలు రెండోస్థానంతో రన్నరప్‌గా నిలిచారు. విజేతలకు నగర పోలీస్ కమిషన్ జ్యోతి ప్రకాశ్ మిర్జి, టిసిఎస్ బెంగుళూ రు ఇన్‌చార్జ్ నాగరాజ్ ఐజరీ, టిసిఎస్ ఫైనాన్షియల్ సొల్యూషన్స్ చై ర్మన్ ఎన్.గణపతి సుబ్రమణ్యం తదితరులు బహుమతులు అందచేశారు. టాప్ 6లో నిలిచిన ఇతర విజేతలకు ల్యాప్‌టాప్‌లు, బైనాక్యులర్లును బహుమతులుగా అందచేశారు.